దరికీ సంక్షేమ పథకాలు

కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

్‌రెడ్డి
ంబర్
కీ సం
ని దేవ
రెడ్డి చె
మూరు
ప్రజా
పాల్గొ
ంగ్రెస్
ని ఆరు
ప్రజల

్యే స్వీకరించారు. ఈ
ంఆర్ మా ట్లాడుతూ
ు లేనివారు కూడా దర
స్తారు. అనంతరం 24
లక్ష్మి, షాదీముబారక్
శారు. కార్యక్రమంలో

సర్పంచ్ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, తోట శ్రీహరి, దేవేందర్‌రెడ్డి, విజయ్‌మోహన్‌రెడ్డి, భీమన్నయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, దేవన్నయాదవ్, బుచ్చన్నగౌడ్, రాములు, సత్తిరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, తాసీల్దార్ ఘన్సీరామ్, డిప్యూటీ తాసీల్దార్‌శ్రీని వాసులు,అ ధికారులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఇంటికే చెక్కులు

• జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్లటౌన్, డిసెంబర్ 29 : లబ్ధిదారుల ఇంటికే నేరుగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు వస్తాయని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జడ్చర్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చేతుల మీదుగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఇక నుంచి నేరుగా లబ్ధిదారుల ఇంటికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అంతకుముందు ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం అనురాగిణి ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అనురాగిణి ఆశ్రమ నిర్వాహకులు ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీలు వెంకటయ్య, నిత్యానందం, కౌన్సిలర్లు రాజు, రహీం, విజయ్, నాయకులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ప్రజాపాల



సమావేశంలో మాట్లాడుతున్న ఎ

మక్తల్, డిసెంబర్ 29 : పారదర్శకంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మండలంలోని కర్ని గ్రామంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జెడ్పీ చైర్‌పర్సన్ వనజ గౌడ్, ఎంపీపీ వనజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత నవంబర్‌లో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సుసౌకర్యం, పేదలకు కార్పొరేట్ దవాఖానాలో వైద్యం చేయించుకోవడానికి రూ.పది లక్షల వరకు ఉచిత ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేశామన్నారు. మరో 4 గ్యారెంటీలను అమలు చేయడానికి ప్రజా పాలన కార్యక్రమంలో గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే చెప్పారు. ఎన్నో ప్రజలకు ఎల్లప్పుడూ అ మస్యల పరిష్కారం కోస ర్యక్రమంలో స్పెషల్ సర్పంచ్ అక్రమ్, ఎంపీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్

తో సర్పంచ్ మృతి

• బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ల్ మండలం సంగం
ుండెపోటుతో మృతి
లు ఇలా ఉన్నాయి.
మ పంచాయతీ కా
కార్యక్రమాన్ని నిర్వ
ఎమ్మెల్యేతో పాటు స
ాప్రతినిధులు పాల్గొ
జుకు ఛాతిలో నొప్పి
. దీంతో హుటాహు
ాఖానకు తీసుకెళ్లగా
డంతో మహబూబ్‌న
గా మార్గమధ్యంలో
స్తులు తెలిపారు. 20
ంస్థల ఎన్నికల్లో రాజు
తీ సర్పంచ్‌గా ఏకగ్రీ

వంగా ఎన్నికయ్యారు. ఇదిలా ఉండగా ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ గుండెపోటుతో హఠాన్మరణం పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

సంగంబండ గ్రామ సర్పంచ్ రాజు గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందడం పట్ల స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సంగంబండ గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజు కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్‌రెడ్డి, కావలి హరి పాల్గొన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

షేక్‌పల్లిలో ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

• టంకర, షేక్‌పల్లిలో దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్ రవినాయక్

హన్వాడ, డిసెంబర్ 29: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రవినాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని టంకర, షేక్‌పల్లి, ఎల్లబాయితండా, హన్వాడ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రజలు ఇస్తున్న దరఖాస్తులను పరిశీలించి, వారికి రశీదు ఇస్తున్నారా లేదా అంటూ పలువివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కేంద్రంలో దరఖాస్తులు అందుబాటులో ఉంచాలన్నారు. రద్దీ ఉంటే అందనంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు బాధ్యతగా ప్రజలు ఇస్తున్న దరఖాస్తులను స్వీకరించాలని తెలిపారు. దరఖాస్తు ఫారంలో తప్పులు లేకుండా పూర్తి చేసి అధికారులకు అందించాలని, జనవరి 6వరకు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. దరఖాస్తులు ఇవ్వని వారు, ఆయాగ్రామాల కార్యదర్శులకు కూడా ఇవ్వవచ్చున్నారు. హన్వాడలో అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్ ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రజలు అధికారులకు సహకరించాలన్నారు. సాయత్రం వరకు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని తెలిపారు.

ఎగబడిన ప్రజలు..

ప్రజాపాలన కార్యక్రమంలో హన్వాడ, టంకర గ్రామాల్లో ఐదు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తులు ఇచ్చేందుకు ప్రజలు ఒక్కసారిగా ఎగబడ్డారు. అధికారులు ఇంటింటికీ వచ్చినా దరఖాస్తులు కొందరికి ఇవ్వకపోవడంతో జిరాక్స్ ఫారంతో దరఖాస్తు చేసుకున్నారు. ప్రజలు ఎక్కువగా కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకున్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు ఫారం నింపేందుకు ఎవరూ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడ్డారు.

కార్యక్రమంలో ఎంపీపీ బాల్‌రాజ్, వైస్ ఎంపీపీ లక్ష్మి, తాసీల్దార్ కిష్టానాయక్, ఎంపీడీవో ధనుంజయ గౌడ్, ఈవోపీఆర్‌డీ వెంకట్‌రెడ్డి, సర్పంచులు రేవతి, అచ్చన్న, శ్రీదేవి, ఏపీఎం సుదర్శన్ ఆయా శాఖాల అధికారులు పాల్గొన్నారు.

పేదల
ప్రభుత

రాజాపూర్/నవాబ్‌పే
మం కోసమే రాష్ట్ర ప్రభ
న్నదని ఎమ్మెల్యే అనుర
మండలంలోని రంగారె
స్తులు స్వీకరించారు. ప్ర
మలు చేస్తుందన్నారు. ఆ
రులు ముదిరెడ్డిపల్లి, ర
మగూడాతండాలో ప్రజ
ఖాస్తులు తీసుకున్నారు.
ద్ధి పనులకు అందరూ స
జనంపల్లి అనిరుధ్‌రెడ్డి మ
లం కొల్లూరు గ్రామంలో
పంచాయతీ భవనాన్ని
తరం ఎమ్మెల్యే అనిరుధ్
ర్యకర్తలు పూలమాల, శా
రు. కార్యక్రమంలో తాసీ
వో లక్ష్మీదేవి, ఎంపీవో
మార్, సర్పంచ్ సొజన్య
చారి, నాయకులు బంగ
యాదవ్, రామకృష్ణ పా

ప్రజలు సద్వినియో

భూత్పూర్, డిసెంబర్
ప్రజాపాలన కార్యక్రమా
కోవాలని ఎమ్మెల్యే మధ
రం మండలంలోని కప్ప
ర్యక్రమంలో పాల్గొని మ
అనుగుణంగా ప్రభుత్వం
తెలిపారు. కార్యక్రమంల
నరేశ్‌గౌడ్, సర్పంచ్ వేణ

జాతీయ లో
వినియోగ

• జిల్లా

మహబూబ్‌నగర్ మె
రాజమార్గమని ప్రిన్సిపల్
రిటీ జిల్లా అధ్యక్షుడు బి
నిర్వహించనున్న జాతీ
చుకొని శుక్రవారం ఆ
చాంబర్లో నిర్వహించిన
డుతూ రాజీ వల్ల ఎన్నో
న్నారు. జాతీయ న్యాయ
రాష్ట్ర హైకోర్టు, రాష్ట్ర న
శాల మేరకు ఈనెల 30న
నిర్వహిస్తున్నట్లు తెలిపా
బూబ్‌నగర్ జిల్లా కోర్టుల
మన్నారు. మెగాలోక్ అ
ష్కరించేందుకు ఇన్సూ
జర్లు, కన్స్యూమర్ ఫోరమ్
లతో సమీక్షించామన్నార
అధారిటీ సెక్రటరీ, సీని
పాల్గొన్నారు.

వైద్య శిబిర

నారాయణపేట టౌన్
గీతా దవాఖానలో హైద
హాస్పిటల్ స్త్రీ వైద్య నిప
ఆధ్వర్యంలో నిర్వహించి
శిబిరం విజయవంతమై
మందికి ఉచితంగా స్క్రీ
చారు. కార్యక్రమంలో డ

భక్తి
మహా

మూసాపేట, డిసెంబ
సంకల్పసిద్ధి అయ్యప్ప
మహాపడి పూజా కార్యక్ర
లంలోని ఆయా గ్రా
కుటుంబ సమేతంగా
తెల్లవారుజామున ఆలం
ప్రారంభించారు. అనంత
మృతాభిషేకం చేశారు.
స్వామి మహాపడి పూజా
కార్యక్రమంలో ఎంపీపీ
సభ్యులు విశ్వేశ్వర్, మం
సులు, శెట్టి శేఖర్, కొం

పదిశాతం తగ్గిన నేరాలు

• ఎస్పీ హర్షవర్ధన్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, డిసెంబర్ 29: జిల్లాలో గత ఏడాది కన్నా నేరాలు పది శాతం తగ్గాయని ఎస్పీ హర్షవర్ధన్ వెల్లడించారు. 2023 జిల్లా నేరాల వార్షిక నివేదికను శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023లో జిల్లా పోలీసులు వివిధ రంగాల్లో అద్భుత పనితీరు కనబరిచారని, జిల్లాలో శాంతి, ప్రశాంతతను కాపాడుకోవడంలో విజయవంతమయ్యామన్నారు. ముఖ్యంగా ఎన్నికలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా విజయవంతంగా ముగించామన్నారు. 2022లో 6,518 కేసులు నమోదు కాగా, 2023లో 10శాతం తక్కువగా 5,816 కేసులు నమోదయ్యాయని చెప్పారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గిందన్నారు. సమావేశంలో ఏఎస్పీ ఎ రాములు, డీఎస్పీ మహేశ్ తదితరులు ఉన్నారు.

డీజేలకు అనుమతి లేదు..

నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, మద్యం తాగి రోడ్లపై వాహనాలు నడిపి పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. డీజేలకు అనుమతి లేదన్నారు. రాత్రి 12 గంటల వరకు వేడుకలు జరుపుకోవాలన్నారు.

ంతా ధైర్యంగా ఉండండి

మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మద్దిగట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీపెద్దమ్మతల్లి ఆలయంలో ప్రారంభ పూజల కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి డికే అరుణ, ఎమ్మెల్యేలు మధుసూదన్‌రెడ్డి, మెగారెడ్డి, ఎం పీపీ కదిరె శేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి హాజరై ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహాయాదవ్, నాయకులు శివరాములు,రఘు పతిరెడ్డి, రవీందర్‌గౌడ్, రాజు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

దేవరకద్ర, డిసెంబర్ 29 : మండలంలోని పెద్ద రాజమూర్‌లో మాజీ ఎంపీటీసీ రాములు ఇటీవల మృతి చెందాడు. విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శుక్రవారం పెద్దరాజమూర్ గ్రామానికి వెళ్లి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్ని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపీపీ రమాదేవి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, నాయకులు కర్ణం రాజు, శ్రీకాంత్‌యాదవ్, సత్యంసాగర్, యుగెందర్ రెడ్డి ఉన్నారు.

కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ

జడ్చర్లటౌన్ : 6వ వార్డులో పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు

జడ్చర్లటౌన్, డిసెంబర్ 29 : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 6, 7, 8, 9వ వార్డుల్లో కొనసాగింది. 6వ వార్డులోని ఎర్రసత్యం పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన దరఖాస్తు స్వీకరణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ మోహన్‌రావు పరిశీలించారు. అదేవిధంగా 8వ వార్డులో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణ కేంద్రాల వద్ద లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ మహమూద్‌షేక్‌ను ఆదేశించారు. దరఖాస్తుల ఫారాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే మండలంలోని ఆలూర్, ఉదండాపూర్, కోడుగల్, బూర్గుపల్లి, వల్లూర్, కొండేడు గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించగా వల్లూర్‌లో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ పరిశీలించారు.

నారాయణపేట మండలంలో..

నారాయణపేటరూరల్, డిసెంబర్ 29 : పేట మండలంలోని జాజాపూర్, తిర్మలాపూర్, కోటకొండ, లింగంపల్లి, పిల్లిగుండ్లతండాలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతున్నది. మండలంలోని జాజాపూర్‌లో ఈ కార్యక్రమాన్ని శుక్రవారం పేట అదనపు కలెక్టర్ మయాంక్‌మిట్టల్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతువేదికలో ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించి సిబ్బందికి పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో శైలజ, సర్పంచ్ కోట్ల సుగుణమ్మ, తాసీల్దార్ రాణాప్రతాప్‌సింగ్, ఎంపీడీవో వెంకటయ్య, ఏవో శరత్‌చంద్ర, ఎంపీవో బాలాజీ, ఏపీఎం శకుంతల, డీటీ నారాయణ పాల్గొన్నారు.

మాగనూరులో..

మాగనూరు, డిసెంబర్ 29 : దరఖాస్తుల స్వీకరణ లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ మియాంక్ మిట్టల్ అన్నారు. మండలంలోని వర్కూర్‌లో రెండోరోజు కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. తనిఖీ చేసే సమయంలో గ్రామస్తులు ఎక్కువగా లేకపోవడంతో జనాలు వస్తున్నారా లే దా అని ఎంపీడీవో శశికళను అడిగారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణమాచారి పంచాయతీరాజ్ ఏఈ పాల్గొన్నారు.

మరికల్‌లో..

మరికల్, డిసెంబర్ 29 : మండలంలో ప్రజాపాలన కార్యక్రమం శుక్రవారం దహ్వార్, కన్మనూర్, పెద్ద చింతకుంట గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మద్వార్‌లో ఈ కార్యక్రమాన్ని ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ సత్యన్న పరిశీలించారు. మరికల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి శ్రీనివాస్‌రావు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ సునీత, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో పావని, ఆర్ఐలు సుధాకర్‌రెడ్డి, శ్రీశైలం ఉన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ మండలంలోని కిష్టాపూర్, గోటూర్, చర్లపల్లి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. రేషన్ కార్డులు, ఇండ్లు, పింఛన్‌లకు ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు అందజేశారు. ధన్వాడ మండల ప్రజాపాలన నోడల్ అధికారి శ్రీనివాసులు చర్లపల్లి నుంచి వస్తుండగా గురువారం వాహనం బోల్తాపడి గాయపడ్డారు. దీంతో నూతన నోడల్ అధికారిగా సుదర్శన్‌ను నియమించారు. కార్యక్రమంలో తాసీల్దార్ సింధూజ, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీవో సుదర్శన్, అధికారులు పాల్గొన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, డిసెంబర్ 29 : ఆరు గ్యారెంటీ పథకాల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తాసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని మండలంలోని లక్ష్మీపల్లి, బస్వాయిపల్లి, పెద్దగోప్లాపూర్, గూరకొండ గ్రామాల్లో నిర్వహించారు. అనంతరం ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఆయా గ్రా మాల సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

జడ్చర్ల మున్సిపాలిటీలోని 7వ వార్డులో
దరఖాస్తు ఫారాలను అందజేస్తున్న మున్సిపల్ సిబ్బంది

మక్తల్‌లో..

మక్తల్ టౌన్, డిసెంబర్ 29 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన ప్రతిఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ జాన్‌సుధాకర్ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమం శుక్రవారం మక్తల్ మండలంలోని సంఘం బండ, గుర్లపల్లి, వనాయకుంట, కర్ని గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. 1200 దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సద్గుణ, తాసీల్దార్ సుధాకర్, మిథున్ చక్రవర్తి ఉన్నారు.

కోయిలకొండలో..

కోయిలకొండ, డిసెంబర్ 29 : దరఖాస్తుల స్వీకారంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని వచ్చే నెల 6వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రత్యేకాధికారి మధుసూదన్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని కొత్తలాబాద్‌తో పాటు తదితర గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకారణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం, సర్పంచ్ చరిత, ఎంపీటీసీ సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ రూరల్ మండలంలో..

పాలమూరు, డిసెంబర్ 29 : మహబూబ్‌నగర్ రూరల్ మండలం రాంచంద్రపూర్, అప్పాయపల్లి, ఫతేపూర్, భవానితండా పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో మొత్తం 1,540 దరఖాస్తులు వచ్చాయని మండల అధికారులు తెలిపారు. దరఖాస్తులను రూరల్ తాసీల్దార్ సుందర్‌రాజ్, ఎంపీడీవో జ్యోతి స్వీకరించారు.

అభయహస్తం ఫారాలు ఇవ్వలేదని ఆందోళన

బోయపల్లిలో దరఖాస్తు చేసేందుకు వచ్చిన ప్రజలు

మహబూబ్‌నగర్‌టౌన్, డిసెంబర్ 29: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వార్డులో అభయహస్తం దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమం కొనసాగుతున్నది. శుక్రవారం రెండో రోజు జిల్లా కేంద్రంలోని దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను ఆర్‌డీవో అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, రెవెన్యూ అధికారులు పర్యవేక్షించారు. 18, 33, 43, 46, 6, 7, 13, 16వ వార్డులలో కేంద్రాలను ఏర్పాటు చేశారు. వార్డులో ప్రత్యే క బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆర్‌డీవో అనిల్‌కుమార్ తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తు ఫారంలో ఆయా గ్యారెంటీలకు సంబంధించిన లబ్ధి పొందేందుకు వివరాలు పొం దుపర్చడం జరిగిందన్నారు. వాటిలో ఏది అవసరమో దానికి మాత్రమే టిక్ మార్క్ చేయాలన్నారు. పూర్తి సమాచారం జాగ్రత్తగా నింపాలని సూచించారు. ఇదివరకే పింఛన్ పొందుతున్న వారు మళ్లీ పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవద్దని తెలిపారు.

బోయపల్లిలో ఆందోళన

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం ఫారాలు తమకు అందలేదంటూ పలువురు స్థానికులు ఆందోళనకు దిగారు. పదుల సంఖ్యలో వచ్చిన ప్రజలు ఫారాల కోసం ఎగబడ్డారు. మధ్యాహ్నం రెండు గంటలకు బోయపల్లి 16వ వార్డులో సభ ప్రారంభం కాగానే పలువురు మహిళలు మున్సిపల్ సిబ్బంది వద్దకు దూసుకువచ్చారు. మాకు ఫారాలు ఇవ్వకుండానే దరఖాస్తులు ఎలా స్వీకరిస్తున్నారని ప్రశ్నించారు. తేరుకున్న మున్సిపల్ సిబ్బంది వెంటనే మున్సిపల్ కార్యాలయం నుంచి ఫారాలు తెప్పించి ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది.

దరఖాస్తులు కొనుగోలు చేయొద్దు

మాగనూరు, డిసెంబర్ 29: మండల ప్రజలు అభయహస్తం దరఖాస్తులను బయట కొనుగోలు చేయొద్దని మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణమాచారి అన్నారు. శుక్రవారం కొత్తపల్లి, వర్కూర్, ఉజ్జలి గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు.

నేడు దరఖ

మహబూబ్‌నగర్ టౌ
కార్యక్రమంలో భాగంగా
స్తున్నట్లు మున్సిపల్ క
టనలో తెలిపారు. వార్డు
ర్డుల్లో ఉదయం 8 నుం
కు దరఖాస్తులు స్వీకరిస్తా
40, 47 వార్డుల్లో మధ్
యంత్రం 6 గంటల వ
ప్రజలు దరఖాస్తు చేసుక

ఆలిండియా బాస్కె

మహబూబ్‌నగర్‌టౌ
ఇంటర్ యూనివర్సిటీస్
యూనివర్సిటీ జట్టుకు
ఇటీవల బెంగళూరులో
యూనివర్సిటీస్ టోర్న
హిందుస్తాన్ యూనివర్
హబూబ్‌నగర్ జిల్లా కో
ప్రియాంక పాల్గొని ప్ర
హైదర్, ఖలీల్ హర్షం వ

మస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్
TS
DA Approved
పడకల ప్రభుత్వ
ద్ధతిలో 10,000/-
7780483434.
NT-314492
SALE
కర్నూల్ హైవే
ంచల్ లేఔట్‌లో
. Marketing
33399095
NT-320376
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794